శాంతి భద్రతల పరిరక్షణకే కవాత్

సిద్దిపేట టౌన్,డిసెంబర్ 24 : శాంతి భద్రతల పరిరక్షణకే పోలీస్ కవాత్ నిర్వహిస్తున్నట్లు సిద్దిపేట ఏసీపీ మధు అన్నారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాత్‌ను ఆయన ప్రా రంభించారు.ఈ సందర్భంగా మాట్లా డుతూ..సిద్దిపేట భౌగోళిక పరిస్థితులు తెలు సుకునేందుకే జిల్లాకు ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ వచ్చిందన్నారు. శాంతిభద్రతలు,మత ఘర్షణలు తదితర ఘటనలు తలెత్తినప్పుడు ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ రంగలోకి దిగి అదుపులోకి తీసుకువస్తుందన్నారు. కార్యక్రమంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ బగేల్, సీఐలు వాసుదేవా రావు,ఉపేందర్, మల్లేశ్వరరావు, హరిబాబు,

సిద్దిపేటలో కవాత్ చేస్తున్న ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్

విద్యాసాగర్ ,ప్రవీణ్‌కుమార్, ర్యాపిడ్ యాక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

సిద్దిపేటలో రామ, శివ లిఖిత యజ్ఞం

సిద్దిపేట,డిసెంబర్24: శృంగేరి పీఠం వారు తలపెట్టిన "హరిహర నామామృతం" కోట్లాది లిఖిత మహాయజ్ఞం దేశమంతా జరుగుతున్నదని, దేవాలయంలో శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అన్నారు. మంగళవారం సిద్దిపేట పట్టణంలోని ప్రస న్నాంజనేయ ఆలయంలో వందలాది భక్తులు పాల్గొని 108 రామ, శివ లిఖిత నామాలు లిఖించి అక్కడే రామకోటి రామ రాజుకు అందజేశారు.ఈ సందర్భంగా రామ

108 రామ, శివ లిఖిత నామాలు లిఖించి రామరాజుకు అందజేస్తున్న భక్తులు

కోటి రామరాజును సన్మానించారు. శ్రీరామకోటి భక్త బృందం, ఆలయ ప్రతినిధులు శ్రీనివాసాచారి, చంద్రమౌళి, అర్చకుడు వెంకటరమణచార్యులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు బీఆర్ఎస్ చేయూత

మిరుదొడ్డి డిసెంబర్ 24 : మిరుదొడ్డి టౌన్‌కు చెందిన పుల్లూరి పోషవ్వ, ఫకీర్‌గల్లా పోచవ్వ అనే మహిళలు ఇటీవల మృతి చెందారు.మంగళవారం బీఆర్ఎస్ మిరుదొడ్డి మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయంతో పాటు బియ్యం అందజేశారు. బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు బాబు, నాయకులు మల్లయ్య , ఎల్లం, రాజయ్య పాల్గొన్నారు.

మిరుదొడ్డిలో ఆర్థికసాయంతో పాటు బియ్యం అందజేస్తున్న అంజిరెడ్డి

ఆయిల్ పామ్‌సాగుతో అధిక ఆదాయం

మిరుదొడ్డి(అక్బర్‌పేట-భూంపల్లి)డిసెంబర్ 24: ఆయిల్‌పామ్‌సాగుతో రైతులు అధిక ఆదాయం పొందవచ్చని అక్బర్‌పేట-భూంపల్లి మండల ఏవో సత్య అన్వేష అన్నారు. మంగళవారం మండలంలోని మోతెలో రైతులకు ఆయిల్‌పామ్‌సాగుపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరినే కాకుండా ఆయిల్‌పామ్‌సాగుపై రైతులు మక్కువ పెంచుకోవాలని

రైతులకు అవగాహన కల్పిస్తున్న మండల ఏవో సత్య అన్వేష

సూచించారు.కార్యక్రమంలో ఏఈవోలు సాయికుమార్,లోహిత్ పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

తొగుట డిసెంబర్ 24: ఉచిత పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి రమేశ్ సూచించారు.మంగళవారం మండలంలోని చందాపూర్‌లో డాక్టర్ రమేశ్ ధ్వర్యంలో గోపాల మిత్ర శిబిన్ని ప్రారంభించి మందులు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన గర్భకోశ వ్యాధులు, వాటి నివారణ గురించి రైతులకు వివరించారు. సూపర్ వైజర్

రైతులకు మందులు పంపిణీ చేస్తున్న మండల పశువైద్యాధికారి రమేశ్

భాస్కర్,గోపాలమిత్ర మహ్మద్ వాజీద్, అటెండర్ పురుషోత్తం,రైతులు పాల్గొన్నారు

మృతురాలి కుటుంబ సభ్యులకు పరామర్శ

కొమురవెల్లి, డిసెంబర్ 24 : మండలంలోని రసూలాబాద్‌కు చెందిన బండి సుజాత ఇటీవల గుండెపోటుతో మృతి చెందింది. ఈ విషయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామిగౌడ్ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాడు. మంగళవారం ఎమ్మెల్యే పల్లా మృతురాలి కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించడంతో పాటు రూ.5వేలు స్వామిగౌడ్ ద్వారా అందజేశారు. బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి గౌడ్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించ

మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న రాజేందర్‌రెడ్డి, స్వామిగౌడ్

డంతో పాటు వేర్వేరుగా రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు.

ఆటో డ్రైవర్లకు అండగా బీఆర్‌టీయూ

జగదేవపూర్, డిసెంబర్24: ఆటో డ్రైవర్లకు బీఆర్‌టీయూ అండగా ఉంటుందని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైదవాఖానలో చికిత్స పొందుతున్న మండలంలోని తీగుల్ గ్రామానికి చెందిన జంగా యాదగిరికి గజ్వేల్‌లో బీఆర్‌టీయూ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు నగేశ్‌కుమార్, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళితో కలిసి మంగళవారం రూ.50వేల చెక్కు అందజేశారు. బీఆర్‌టీ యూ జిల్లా అధ్యక్షుడు కనకయ్య,



యాదగిరికి చెక్కు అందజేస్తున్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

కార్మికులు రాజు, డేవిడ్, దేవేందర్, మల్లేష్, రఫియొద్దిన్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఆయిల్, కాపర్ వైరు చోరీ

జగదేవపూర్,డిసెంబర్24: గుర్తు తెలియని దుండగులు ట్రాన్స్‌ఫార్మర్ పగులగొట్టి అందులోని ఆయిల్, కాపర్ వైరు చోరీ చేసిన ఘటన మండలంలోని గొల్లపల్లిలో చోటుచేసుకుంది. రైతులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని తీగల్ల నర్సింహులు వ్యవసాయ పొలం వద్ద 25కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. మంగళవారం పొలం వద్దకు వెళ్లి చూసిన రైతులకు ట్రాన్స్‌ఫార్మర్ గద్దె మీద నుంచి కింద పడేసి ఉండటాన్ని గుర్తించారు. విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న అధికారులు ట్రాన్స్‌ఫార్మర్‌లోని ఆయిల్, కాపర్ వైరు చోరీకి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

సిద్దిపేట కలెక్టరేట్,డిసెంబర్ 24: ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ మనుచౌదరి జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ మందిరంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో కలిసి అర్జీదారుల నుంచి ఆయన దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.భూ సంబంధిత, ఇండ్లు, ఆసరాపింఛన్లపై 75 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో నాగరాజమ్మ, డీఆర్డీవో

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

జయదేవ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన చర్చిలు

హుస్నాబాద్‌లో క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన బేతేలు ప్రార్థనా మందిరం

హుస్నాబాద్‌టౌన్, డిసెంబర్ 24: క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని పట్టణంలోని పలు చర్చిలు ముస్తాబయ్యాయి. క్రైస్తవుల అతిపెద్ద పండుగ క్రిస్మస్ కావడంతో పలు చర్చిలు కొత్తశోభను అలంకరించుకున్నాయి. పట్టణంలోని బీలీవర్స్, బేతే లు, కర్మేల్ పుల్ గాస్పల్‌తోపాటు పలు చర్చిల్లో వేడుకలు నిర్వహించేందుకు అందంగా ముస్తాబు చేశారు. విద్యుత్ వెలుగులతో ఆయా చర్చీలను ఆలంకరించి ముస్తాబు చేశారు.

మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లో

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్24: క్రిస్మస్‌కు మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లోని చర్చిలు ముస్తాబయ్యాయి. చర్చిలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. క్రిస్మస్‌ను పురస్కరించుకొని క్రైస్తవులు తమ ఇండ్లను సైతం ముస్తాబు చేసుకున్నారు.

సిద్దిపేటలో.

హుస్నాబాద్‌లో ముస్తాబైన కర్మెల్‌పుల్‌గాస్పల్

వల్లంపట్లలో విద్యుత్ దీపాలతో అలంకరించిన చర్చి



విద్యుత్ దీపాలకాంతుల్లో సిద్దిపేట సీఎస్ఐ చర్చి

సిద్దిపేట టౌన్,డిసెంబర్ 24 : సిద్దిపేటలో 145 ఏండ్ల చరిత్ర కలిగిన సీఎస్ఐ చర్చి క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైంది. చర్చిల వద్ద క్రిస్మస్ ట్రీ,శాంతాక్లాజ్‌లు స్టార్లను సుందరంగా అలంకరించారు. క్రిస్మస్ పండుగ ముందుస్తు వేడుకల్లో భాగంగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సీఎస్ఐ చర్చి రెవరెండ్ ఆంటోని మాట్లాడారు

ట్రిబుల్ ఆర్‌కు భూములు ఇవ్వం

గజ్వేల్, డిసెంబర్ 24 : గ్రామాల్లో పోలీస్ బెటాలియన్ రక్షణగా ప్రభుత్వం రెవెన్యూ అధికారులచే సర్వే నిర్వహిస్తున్నదని వర్గల్ మండలం సామలపల్లికి చెందిన రైతులు మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేసి సర్వేను విరమించాలని కోరారు. ఈ సందర్భంగా రైతులు కార్తిక్‌గౌడ్, సత్యనారాయణ, మల్లేశం మాట్లాడు తూ... రోడ్డు నిర్మాణానికి వ్యవసాయ భూములు ఇవ్వమని, చావడానికైనా సిద్ధమేనని తేల్చి చెప్పారు. రెండు రోజులుగా చేపడుతున్న ట్రిపుల్‌ఆర్ సర్వేతో రైతులు ఆందోళన చెందుతున్నారని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. తమ సాగుభూమికి మార్కెట్ డిమాండ్

ట్రిబుల్‌ఆర్ నిర్మాణానికి భూములు ఇవ్వమని నినాదాలు చేస్తున్న రైతులు

ఉందని, అలాంటి విలువైన భూములను రోడ్డు నిర్మాణానికి తీసుకోకూడదని రైతులు అధికారులను కోరారు. రెండో రోజు జగదేవ్‌పూర్ మండలం పీర్లపల్లి, మర్కూక్ మండలం నరసన్నపేట గ్రామాల్లో రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టారు.

నిబంధనలు అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు

జిల్లా వ్యవసాయాధికారి రాధిక

సిద్దిపేట అర్బన్, డిసెంబర్ 24: ఎరువులు, విత్తన దుకాణాదారులు నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయాధికారి టి.రాధిక హెచ్చరించారు. మంగళవారం సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పలు ఎరువులు, విత్తన దుకాణాలను మండల వ్యవసాయాధికారి శ్రీనాథ్‌తో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులకు యాసంగి సాగులో నాణ్యమైన విత్తనాలు అందించేలా విత్తన డీలర్లు సహకరించాలన్నారు. సాగుకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచుకోవాలని, ఎలాంటి కృత్రిమ కొరత సృష్టించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్ర

ఎన్సాన్‌పల్లిలో ఎరువుల దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న డీఏవో రాధిక

మిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడమే కాకుండా.. సదరు షాపు లైసెన్స్ కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు. అంతకుముందు మండల వ్యవసాయాధికారి శ్రీనాథ్ మండల పరిధిలోని బక్రిచెప్యాలలో హైబ్రిడ్ విత్తన ఉత్పత్తి చేపడుతున్న రైతుల పొలాలను పరిశీలించి తగు సూచనలు చేశారు.

యాసంగి సాగుపై రైతులకు అవగాహన

అక్కన్నపేట, డిసెంబర్ 24: మండలంలోని కుందన్‌వానిపల్లి,చౌటకుంటతండా, పంతు ల్‌తండాల్లో మంగళవారం వ్యవసాయాధికారులు యాసంగి సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ పల్లవి మాట్లాడా రు. మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. పలువురు రైతులు దుక్కి చేయకుండానే సాగు చేసిన పొద్దుతిరుగుడు మొక్కజొన్న పంట చేనును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.కార్యక్రమంలో మం డల వ్యవసాయాధికారి తస్లీమా సుల్తానా, ఏఈవో శ్రీలత పాల్గొన్నారు.

కుందన్‌వానిపల్లిలో మొక్కజొన్న చేనును పరిశీలిస్తున్న అధికారులు

పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన వైస్‌చాన్స్‌లర్

కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న వీసీ ఉమేశ్‌కుమార్

హుస్నాబాద్, డిసెంబర్ 24: హుస్నాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను శాతవాహన యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ ఉమేశ్‌కుమార్ మంగళవారం సందర్శించారు. కళాశాలలో జరుగుతున్న డిగ్రీ పరీక్షలను పరిశీంచారు. పరీక్షలు జరుగుతున్న విధానాన్ని పర్యవేక్షించడంతో పాటు ప్రిన్సిపాల్, అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంతరం లేకుండా జరుగుతుండటంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాలలో సౌకర్యాలపై ఆరాతీశారు. అనంతరం వీసీని ప్రిన్సిపాల్, అధ్యాపకులు సన్మానించారు. ప్రిన్సిపాల్ విజయగిరి భిక్షపతి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు

కల్లు దుకాణాలు, డిపోలపై దాడులు

- 13 గ్రాముల ఆల్ఫాజోలం, కల్తీకల్లు స్వాధీనం
- నిందితులను అదుపులోకి తీసుకున్న అధికారులు

సిద్దిపేట టౌన్,డిసెంబర్ 24 : సిద్దిపేట పట్టణ ,పరిసర ప్రాంతాల కల్లు దుకాణాలు, డిపోలపై యాంటీ నార్కోటిక్స్ బ్యూరో,డీఎస్పీలు ఉపేందర్,పుష్పకుమార్ సోమనాథం నేతృత్వంలో మంగళవారం ఏకకాలంలో దాడులు నిర్వహించారు.కల్లు దుకాణాల యజమానులు,విక్రేయితలు నిషేధిత ఆల్ఫాజోలం కల్లులో కలిపి విక్రయిస్తూ అక్రమంగా డబ్బు సంపాదిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని నమ్మదగిన సమాచారం అందిందన్నారు.యాంటీ నార్కోటిక్స్ అధికారులు రంగంలోకి దిగారు. సిద్దిపేట,పరిసర ప్రాంతాల్లో నాలుగు కల్లు దుకాణాలపై దాడులు చేశారు.వారి వద్ద నుంచి 13 గ్రాముల ఆల్ఫాజోలం,1118 కల్తీ కల్లు సీసాలు,800 వందల లీటర్ల కల్లును స్వాధీనం చేసుకున్నారు. కల్లు కల్తీకి పాల్పడిన రాములు,రాజు,అంజయ్యగౌడ్,శ్రీనివాస్‌గౌడ్‌ను అదుపులోకి తీసుకున్నారు.పరారీలో ప్రకాశ్‌గౌడ్,శ్రీనివాస్‌గౌడ్, అనిల్, రాజు, రాజుగౌడ్ ఉన్నారు. జిల్లాలో ఎవరైనా కల్లులో ఆల్ఫాజోలం కలిపి విక్రయిస్తే సెల్: 8712671111,నార్కోటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ 1908 నంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. దాడుల్లో ఏసీపీ మధు,సీఐ వాసుదేవారావు,ఉపేందర్,విద్యాసాగర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల్లో చైతన్యంతోనే అవార్డు కైవసం

బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

చేంజ్‌మేకర్స్ కన్‌క్లేవ్ అవార్డును చైర్‌పర్సన్ రజితకు అందజేస్తున్నమంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్‌టౌన్, డిసెంబర్ 24: ప్రజల్లో చైతన్యంతోనే అవార్డు వచ్చిందని బీసీసంక్షేమ, రవాణాశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మున్సిపల్‌కు చేంజ్‌మేకర్స్ కన్‌క్లేవ్ అవార్డు రావడంతో మంగళవారం రాత్రి అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పట్టణానికి భవిష్యత్‌లో వరదనీటి ముంపులేకుండా ప్రణాళికలు తయారుచేస్తున్నట్లు తెలిపారు. హుస్నాబాద్ నాలుగుజిల్లాల కేంద్రంగా ఉన్నదని, పలు ఆలయాల తోపాటు గౌరవెల్లి రిజర్వాయర్ తదితర ప్రాజెక్టులు ఉన్న ఈ ప్రాంతంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ రవికుమార్, చైర్మన్, వైస్‌చైర్మన్, కౌన్సిలర్లు, జవాన్లు సారయ్యను మంత్రి సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, మున్సిపల్‌వైస్‌చైర్ పర్సన్‌అయిలేని అనిత, మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్‌గౌడ్, సింగిల్‌విండోచైర్మన్ బొలిశెట్టి శివయ్యతో పాటు పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన డివిజన్ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

హుస్నాబాద్‌టౌన్, డిసెంబర్ 24: హుస్నాబాద్ డివిజన్ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు సోమవారం రాత్రి ముగిశాయి. హుస్నాబాద్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 21 నుంచి 23వతేదీవరకు నిర్వహించిన పోటీల్లో పలువురు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి హుస్నాబాద్‌కు పేరుతీసుకురావాలని మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న, జిల్లాగ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి కోరారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్ కొంకట నళినిదేవి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వడ్డెపల్లి వెంకటరమణ, సలహాదారులు జంగపల్లి వెంకటనర్సయ్య, కొలుగూరి సత్యనారాయణ, అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల వంటావార్పు

సిద్దిపేట కలెక్టరేట్ వద్ద వంటావార్పులో పాల్గొన్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

సిద్దిపేట అర్బన్, డిసెంబర్ 24: తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట చేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల నిరవధిక సమ్మె 15వ రోజుకు చేరింది. మంగళవారం సమగ్ర శిక్షా ఉద్యోగులు వంటావార్పు నిర్వహించారు. సమ్మె చేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులకు తెలంగాణ స్టేట్ సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా టీఎస్‌సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ మాట్లాడుతూ.. సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని ప్రభుత్వం చెప్పిందని గుర్తు చేశారు. టీఎస్‌సీపీఎస్ఈయూ నాయకులు, సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

చేర్యాల, డిసెంబర్ 24 : టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఆరో రాష్ట్ర విద్యావైజ్ఞానిక మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఎంఈవో రచ్చ కిష్టయ్య మంగళవారం పట్టణంలోని ఎమ్మార్సీ భవనం ఎదుట ఆవిష్కరించారు.ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చిర్ర యాదగిరి మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు తమ సంఘం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో విద్యా,వైజ్ఞానిక సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ నెల 28,29, 30వ తేదీల్లో నల్లగొండ జిల్లా కేంద్రంలో సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారత ఆర్థిక వ్యవస్థలో మధ్య తరగతి ప్రజలకు ఏం జరుగుతుంది ?, విద్యలో రాజ్యాంగ విలువు, జాతీయ విద్యా విధానం-ప్రభుత్వ

చేర్యాలలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో, నాయకులు

విద్య పై ప్రభావం అనే అంశాలపై నిపుణుల సందేశాలు ఉంటాయన్నారు. సభలకు ఉపాధ్యాయులు భారీగా తరలిరావాలని కోరారు. జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్కుమార్, చేర్యాల, మద్దూరు మండల ప్రధాన కార్యదర్శులు పిల్లి రాజు, కాటం శ్రీనివాస్, సీనియర్ నాయకులు సత్యనారాయణ, పాక చంద్రమౌళి, కాటం రాజశేఖర్ పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

హుస్నాబాద్, డిసెంబర్ 24: హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో వరంగల్ మెడికవర్ దవాఖాన వారు మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. రిటైర్డు ఉద్యోగులతోపాటు కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. షుగర్, బీపీ, పల్స్, ఈసీజీ పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచిత వైద్య కూపన్లు పంపిణీ చేశారు. వీరికి వరంగల్‌లోని తమ దవాఖానలో ఉచిత చికిత్సలు చేయిస్తామని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ నిహారిక, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు వీరసోమయ్య, చిట్టి దేవేందర్‌రెడ్డి, గంగం రాంరెడ్డి, రాజగోపాల్‌రావు పాల్గొన్నారు.

పవర్ ట్రాన్స్‌ఫార్మర్ నిర్మాణ పనుల పరిశీలన

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్24: మద్దూరు మండలంలోని మర్మాముల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏర్పాటు చేస్తున్న పవర్ ట్రాన్స్‌ఫార్మర్ నిర్మాణ పనులను మంగళవారం చేర్యాల ఏడీఈ వెంకట్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్‌స్టేషన్‌లో 5 ఎంవీఏ సామర్థ్యం గల పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనికితోడు మద్దూరు మండలంలోని వంగపల్లి, ధూళిమిట్ట మండలంలోని కూటిగల్ గ్రామాల్లో నూతనంగా 33/11కేవీ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే స్థల సేకరణ చేపట్టినట్లు తెలిపారు. త్వరలోనే ప్రభుత్వం నిర్మాణ పనులకు టెండర్లు పిలువనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు.

మల్లన్న కల్యాణానికి నామమాత్రపు ఏర్పాట్లు

చేర్యాల, డిసెంబర్ 24 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి కల్యాణోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను ఆలయవర్గాలు నామమాత్రంగా చేస్తున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి ఆరోపించారు.మంగళవారం పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి తాడూరు రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 29న నిర్వహించే కల్యాణోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లు నత్తనడకన కొనసాగుతున్నాయని, ఆలయ అధికారులు ఏర్పాట్లు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ ఇటీవల కొమురవెల్లిలో పర్యటించి ఈ నెల 25లోగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించినప్పటికీ నామమాత్రంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయన్నారు. కల్యాణానికి వచ్చే భక్తులకు పార్కింగ్ సౌకర్యం, తాగు నీటి వసతి కల్పించడంలో అధికారులు శ్రద్ధ వహించడం లేదన్నారు.సమావేశంలో నాయకులు తేలు ఇస్తారి, సార్ల యాదయ్య, తాడూరి భరత్‌కుమార్, దయానంద్ పాల్గొన్నారు.

జేఏసీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

చేర్యాల, డిసెంబర్ 24 : అన్ని అర్హతలు గల చేర్యాల పట్టణానికి రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా చేర్యాలలో బైక్ ర్యాలీ నిర్వహించి అక్కడ నుంచి నేరుగా కలెక్టరేట్‌కు తరలివెళ్లి కలెక్టర్ మనుచౌదరికి జేఏసీ ఆధ్వర్యంలో నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చేర్యాల ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కావాలంటే రెవెన్యూ డివిజన్ ఏర్పాటే శరణ్యమన్నారు.కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మనుధర్మంపై యుద్ధం ప్రకటించిన పెరియర్

గజ్వేల్, డిసెంబర్ 24 : బడుగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మనుధర్మంపై యుద్ధం ప్రకటించి తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి పెరియర్‌రామస్వామి అని డీబీఎఫ్ రాష్ట్రకార